
నాటి క్రికెటర్ల మేటి జ్ఞాపకాలు ఈ బ్యాట్‌లు

## సోలీ స్పోర్ట్స్

సోలీ ఆడమ్ 2001 సంవత్సరంలో క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. ఆ సందర్భంలో క్లబ్ క్రికెట్‌లో ఆయన సాధించ లేనిది ఏదీ లేదని కొనియాడుతూ బ్రిటన్ పత్రికలు కథనాలు రాశాయి. కానీ, సాధించాల్సింది ఇంకా ఉందని ఆయన 'సోలీ స్పోర్ట్స్' ప్రారంభించాడు. తన వ్యాపార సంస్థలన్నిటినీ పిల్లలకు ఇచ్చి, 'స్పోర్ట్స్ బిజినెస్' చూసుకుంటున్నాడు. క్రికెటర్లకు, క్రికెట్ పోటీలకు స్పాన్సర్‌గా ఇప్పటికీ ఆటపై తన ప్రేమను చాటుకుంటున్నాడు.

వారంలో ఆరు రోజుల పనికి 3.5 పౌండ్ల వేతనం ఇచ్చేవారు. ఆ డబ్బుని జాగ్రత్తగా పొదుపు చేసుకునేవాడు. డబ్బులు పోగయ్యాక ఒక కారు కూడా కొన్నాడు. కార్మికుడిగా పనిచేస్తూనే.. మిగతా సమయంలో ట్యాక్సీ నడిపేవాడు. కార్ రిపేరింగ్ కూడా


డ్యూస్‌బరీలో సచిన్, వినోద్ కాంబ్లీతో..

## గోల్డెన్ డేస్

తన జీవితంలో రెండు దశాబ్దాల (1975–95) కాలాన్ని 'గోల్డెన్ డేస్' అని చెబుతాడు సోలీ ఆడమ్ భాయ్. ఆ రోజుల్లో తన ఇల్లు నిరంతరం క్రికెటర్లతో కళకళలాడుతూ ఉండేది. అప్పట్లో క్రికెట్‌లో డబ్బు ఇంతగా లేదు. కాబట్టి క్రికెట్‌ని గొప్పగా ప్రేమించేవాళ్లే ఎక్కువగా ఉండేవాళ్లు. క్రికెటర్ బతకడం చాలాకష్టంగా ఉండేది. తిండి కోసం క్రికెట్ ఆడినవాళ్లూ ఉన్నారు. పేదరికంలో ఉన్న క్రీడాకారుల్ని, జీవన పోరాటంలో కష్టనష్టాల్లో ఉన్న క్రీడాకారుల్ని ఆదుకునేందుకు సోలీ ఆడమ్ ఎంతో కృషి చేశాడు. బెనిఫిట్ మ్యాచ్‌ల పేరుతో పేద క్రికెటర్లను ఆదుకునే ప్రయత్నాలెన్నో చేశాడు. క్రీడాకారుల కోసం 70 బెనిఫిట్ మ్యాచ్‌లు నిర్వహించాడు.

నేర్చుకున్నాడు. ఆ రోజుల్లో.. చల్లని వాతావరణంలో కార్ మెకానిక్ దొరకడం కష్టంగా ఉండేది. కాబట్టి, పని తెలిసినవాళ్లకు డబ్బులు ఎక్కువగా వచ్చేవాళ్లు. ఆ చలిలో ఎక్కడికంటే అక్కడికి వెళ్లి కార్లు మరమ్మతు చేసేవాడు. అలా అతని చేతికి చాలా డబ్బు వచ్చేది. దాంతో కొద్దికాలానికి కంపెనీలో పని మానేశాడు. మెకానిక్‌గానే బిజీ అయిపోయాడు. సంపాదన కూడా పెంచుకున్నాడు.

బరిస్టల్ ట్రేడ్ హాల్ క్లబ్‌లో మంచి క్రికెటర్లు ఉండే


అవి కార్నిక్ కోసం నిర్వహించిన బెనెఫిట్ మ్యాచ్‌లో అవి కార్నిక్, గవాస్కర్ తదితర క్రీడాకారులతో

వాళ్లు. కానీ, వాళ్లు విపరీతంగా మద్యం తాగేవాళ్లు. ఆ ధోరణి సోలీకి నచ్చేదికాదు. ఆ క్లబ్‌ను వదిలేసి.. బాట్లీ ముస్లిం క్రికెట్ క్లబ్‌లో చేరాడు. 1965 నుంచి 69 వరకూ ఈ క్లబ్‌లో ఆడాడు. ఆ తర్వాత విట్లీ లోయర్ క్లబ్‌లో చేరి.. అందులో రెండేళ్లపాటు ఆడాడు. అక్కడి నుంచి 'క్రాస్ బ్యాంక్ ముస్లిం క్లబ్'కు చేరుకున్నాడు. ఇక్కడ ఆడుతున్నప్పుడే.. సోలీ సక్సెస్ రేట్ పెరిగింది. 1973లో లీగ్ చాంపియన్‌షిప్ టైటిల్‌నూ గెలిచాడు. ఆ జట్టుకి కెప్టెన్ అయ్యాడు. సోలీకి అనేక క్లబ్బుల్లో అభిమానులు, స్నేహితులు కూడా పెరిగారు. ఆడిన ప్రతి చోటా.. మంచి ఆటగాడిగా ప్రశంసలు అందుకున్నాడు. అనేక లీగుల్లో గెలిచి.. ఆశించని అవార్డులెన్నో అందుకున్నాడు.

### ఆకలిపై గెలిచిన కాలం

తనకు పరిచయం ఉన్న ఒక పెట్రోల్ బంక్ ఓనర్.. అద్దె లేకుండా నడుపుకోమంటూ సోలీకి తన బంక్‌ను అప్పగించాడు. అప్పులు చేసి మరీ ఆ పెట్రోల్ బంక్‌ని తీసుకున్నాడు సోలీ. ట్యాక్సీ నడుపుతూ, కార్లు రిపేర్ చేస్తూ.. కుటుంబసభ్యుల సహకారంతో ఆ బంక్‌ను విజయవంతంగా నిర్వహించాడు. లాభాల్లో నడిపించాడు. అప్పటినుంచి ఇక సోలీ ఆడమ్ జీవితంలో వెనక్కి తిరిగి చూసుకోలేదు. అలా కష్టపడి సంపాదించిన డబ్బుతో డ్యూస్‌బరీలో ఓ ఇల్లు కొనుక్కున్నాడు. వాళ్ల నాన్న, బాబాయిలతోనూ ఇండ్లు కొనిపించాడు. ఆ తర్వాత మరియం అనే అమ్మాయిని పెండ్లి చేసుకున్నాడు. కొన్నాళ్లకు మరో బంక్ పెట్టాడు. ఇలా.. కొద్దికాలానికే ఏడు పెట్రోల్ బంకులు నిర్వహించే స్థాయికి ఎదిగాడు. వాటి నిర్వహణ బాధ్యతలను కుటుంబసభ్యులకు అప్పగించాడు. ఇబ్బడిముబ్బడిగా వచ్చిన లాభాలతో.. ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకున్నాడు

## విగ్రహం పెడతానంటే.. వద్దన్నాడు!

అప్పట్లో కొన్ని క్రికెట్ క్లబ్బుల్లో ఇంగ్లిష్ వాళ్లే ఆడేవాళ్లు. మరికొన్ని క్లబ్బుల్లో ఆసియన్లు ఉండేవాళ్లు. ఇంగ్లిష్, ఆసియా క్రికెట్ క్లబ్‌ల మధ్య స్నేహ సంబంధాలు పెంచడం కోసం సోలీ ప్రయోగాలు చేశాడు. జాతి, ప్రాంత, మత భేదాలు లేకుండా ప్రతిభావంతులైన క్రీడాకారులు అన్ని చోట్లా అడుగుపెట్టేలా ప్రోత్సహించాడు. క్రీడల్లో సామాజిక దూరం పాటించకుండా సమావేశాలు, క్రికెట్ పోటీలు నిర్వహించేవాడు. పేద క్రికెటర్లకు అండగా నిలబడ్డాడు. వారిని ఆదరించాడు. క్రికెట్ అభివృద్ధికి ఆయన కృషిని గుర్తించిన ఇంగ్లండ్ ప్రభుత్వం డ్యూబరీ ప్రాంతంలోని ఓ పార్క్‌లో ఆయన విగ్రహం ప్రతిష్ఠించాలని భావించింది. ఆ ప్రతిపాదనను సోలీ ఆడమ్ తిరస్కరించాడు.

సోలీ. ఇరవై కార్లు, ఎనిమిది బస్సులు కొన్నాడు. ట్రావెల్ సర్వీసు నిర్వహించాడు. డ్యూస్‌బరీలో పాతిక ఇండ్లను కొనుగోలు చేశాడు.

ఈ క్రమంలో బాట్లీ ముస్లిం క్రికెట్ క్లబ్ సోలీని మరోసారి ఆహ్వానించింది. అందులో చేరి.. 1977 నుంచి నాలుగేళ్లపాటు ఆ క్లబ్‌తో ఆడాడు. క్లబ్‌లో మంచి ప్లేయర్స్ ఉన్నా.. కెప్టెన్ ధోరణితో టీమ్ ఎప్పుడూ ఓడిపోతూ ఉండేది. ఆ అసంతృప్తితోనే ఆ క్లబ్‌ని వీడి.. బ్రిటిష్ వాళ్ల బాట్లీ క్రికెట్ క్లబ్‌లో చేరాడు. 1983 – 87 మధ్యకాలంలో ఈ క్లబ్ తరఫున ఆడుతూ.. మంచి క్రికెటర్‌గా రాణించాడు. దాంతో బాట్లీ క్లబ్ టీమ్ కెప్టెన్ బాధ్యతలను సోలీకి అప్పగించారు. ఆ క్లబ్‌కి కెప్టెన్ అయిన తొలి ఆసియా పౌరుడిగా ప్రత్యేకమైన గుర్తింపు పొందాడు సోలీ. తన కెప్టెన్సీలోనే ప్రతిష్ఠాత్మకమైన జాక్ హమ్‌షేర్ కప్, హెవీ గులెన్ కప్ చాంపియన్‌షిప్ (1986), సెంట్రల్ యార్క్‌షైర్ లీగ్ ప్రీమియర్ చాంపియన్‌షిప్ (1987)ని బాట్లీ క్లబ్